# జీవిత పరమావధి

రవి ఆకాశంలోకి రాబోతున్నాడు. అతనిరాకను తెలుపుతూ కిరణాలు ఆకాశాన్ని ఆక్రమించుకుంటున్నాయి. వెలుగు లోక మంతా పరుచుకుంటోంది.

సంతోషం పట్టలేని గాలి వీవనలు వీస్తోంది. పక్షులు కల కలారావాలు చేస్తూ స్వాగతాలు పలుకుతున్నాయి. కొలనులోని నీరు కదలి కదలి ఆడుతుంటె కలకలమంటున్న కలువలు నీటి అలలపై తేలి ఆడుతున్నాయి.

దేవాలయాలలో గుడి తలుపులు తెరుచుకుంటున్నాయి. హడావిడి పడుతున్న పూజారులు గుడి తలుపులు తెరవడానికి హడావిడి పడుతున్నారు. తలుపులు తెరచినవారు దేవునికి రాగ యుక్తంగా సమున్నతస్థాయిలో సుప్రభాతాలు ఆలపిస్తున్నారు.

అప్పటికే మేల్కొన్న కామేశంగారు కాలకృత్యాలు తీర్చు కుని చన్నీటి స్నానంచేసి ఎర్రని పట్టుధోవతి కట్టుకుని కండువా భుజాలమీదుగా కప్పుకొని వీబూది పిండికట్లు పెట్టుకుని దేవుని మందిరం దగ్గర సుందరకాండ రోజులాగె పారాయణ ప్రారంభిం చాడు.

వీరయ్య పాలు పొయ్యడానికివచ్చి "కామేశంబాబూ పాలూ" అంటూ పిలిచాడు. రోజు ఆపాటికిలేచి ఉండేది అతనని వీరయ్యకు తెలుసు. "ఆ వస్తున్నా" అంటూ కామేశంగారు స్టీలుగిన్నె పట్టు కొచ్చి గడపదగ్గర పెట్టాడు.

"వీరయ్యా! మాకొడుకు కోడలూ కంటె నువ్వే నయమయ్యా పొద్దుటే లేచి నీపని నువ్వు చేసుకుంటున్నావు.

వాళ్ళు ఇంకా లేవనేలేదు. మొద్దునిద్ర మనుషులు.

పెద్దవాళ్ళు ఇంట్లో ఉన్నారనే లేదు వాళ్ళకి.

"అదేంటిబాబుగారు అలా అంటారు. అన్నీ తెలుసున్న మీరు అలా అనకూడదు. మా కొడుకు కోడలు ఎంచేసినా నే పట్టించుకోనుబాబు ఏదో పగలల్లా కష్టపడి వస్తారు. ఆళ్ళ సుఖమే మన సుఖంబాబు.

"నువ్వోసోదిరాయుడివి నాఖర్మకాలి నీతో చెప్పుకోడం. చెవుటివానికి శంఖంఊదినట్లే."

"తలుపేసుకోండి బాబూ" వీరయ్య వెళ్ళిపోయాడు వీటికి దూరంగా ఉన్నమనిషి వీరయ్య.

పూజలు, ఏమి తెలియవు. ఎప్పుడేనా ఎక్కడైన హరి కథలు చెబుతోంటె వింటాడు. అదేన ఏ పోచమ్మగుడిదగ్గరో అంతే అంతకంటే ఏమీ తెలియదు. ఎప్పుడైనా ఏదైన సందేహ మనిపిస్తే పక్క సందులో ఉన్న ఆంజనేయులుస్వామి గుడిదగ్గర కూర్చున్న పూజారి నడిగివస్తాడు. అతను ఏదో ముహుర్తంపెట్టి ఇస్తాడు. అంతే అదేమంచి రోజు అదేమంచి ముహుర్తం. నమ్ముతాడు నమ్మింది చేస్తాడు అంతకంటే పూజలు, వ్రతాలు, నియమాలు ఏమీ తెలియవు. ఆచుట్టుపక్కల వున్నవాళ్ళందరూ మల్లయ్యే నాయకుడు. అందరికి సలహాలిస్తాడు.

కామేశంగారు గబగబ గాసు పొయ్యి అంటించి చిన్న గిన్నెతో పాలు వెచ్చ పెట్టుకున్నారు అవి కాగగానె దేవుని ఎదుట పెట్టారు. నవేద్యం పెట్టాననిపించారు. తరువాత గడగడా తాగేశారు.

ఇంతలో కోడలు లత లేచి వచ్చింది. మామగార్ని చూసి సిగ్గుతో ముణుచుకుపోయింది.

"ఆలస్యమైపోయింది. ఏమిటో మెళకువరాలేదు. బాబు రాత్రి సరిగా నిద్రపోనివ్వలేదు. తెల్లవారగట్ల నిద్రపట్టేసింది. అంది కంగారుగా! గబగబా అక్కడనుంచి బాతురూమువైపు నడచింది.

ఆవిడ మొహం కడుక్కు వచ్చేసింది.

"నా మొహన్న ఇంత కాఫీ తగలై. మీ అత్తయ్యతో నేను కూడా చచ్చిఉంటే ఇన్ని బాధలు ఉండేవికావు"

"అంతమాట అనకండి మావయ్యగారు. ఈరోజుపొరపాటయింది. రేపటినుంచి మీకంటె ముందుగానె లేస్తాను."

"అయినా మాలకూడు తింటున్నాం ఏంచేస్తాం"

"ఇంతలో సుందరంలేచి వచ్చాడు. ఆవరించుకుంటూ "లతా" అంటూ అరిచాడు.

"ఆ వస్తున్ననండి"

"కాఫీ కాఫీ ఈపతి నేవుడు, కాఫీ దేవుడని మరిచితివా" అంటూ తూలిపోడం మొదలుపెట్టాడు.

ఇదిగోనండి కాఫీ అంటూ, మామగారికి అక్కడపెట్టి పరుగెత్తింది. భర్తదగ్గరకు

"కాఫీ ఇదిగోనండీ" అంటూ పడిపోతున్న అతన్ని పట్టు కుంది

అతను ఆగి కాఫీ అందుకుని "క్షమించితిని ప్రేయసీ, వరమ్ము కోరుకొమ్ము" అన్నాడు చెయ్యి పైకెత్తి.

"ఊరుకోండి మీనాన్నగారు ఏమను కొంటారు" అన్నీ కొంటె చేష్టలు అంది విసుక్కుంటూ.

"రామరామ, ఇవేమి సరసాలో పడకగదుల్లో చాలలేన ట్లుంది. అంటూ చేతులు ముందు మూసుకొని తర్వాత కళ్ళురెండు మూసుకున్నాడు.

ఇంతలో ఇళ్ళు ఊడుస్తున్న జానకమ్మ చీపురు పట్టుకు నిలబడి ఒకటే నవ్వుకుంటోంది. కొడుకుకోడలూ సరదాగా ఉంటే మనం సంతోషించాలిగాని దానికే ఇదైపోతారేటండి" అంటూ పని ప్రారంభించింది.

మామగార్ని చూడనే చూసింది సరోజ. కొడుకు కూడా చూడనేచూశాడు.

సరోజ వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"రామరామ! ఇంట్లో ఓ పెద్దముండాకొడుకు ఉన్నాడన్న ధ్యాసే లేదువీళ్ళకి".

అంటూ ప్రారంభించాడు పురాణ పఠనం

"నాన్నా ఓపనిచెయ్యవలసింది, ఆ సుప్రభాతం టేపుచేసి పెట్టేస్తే నీకుభక్తీ వస్తుంది మాకు మేళకువా వచ్చేస్తుంది" అన్నాడు నవ్వుతూ.

"సిగ్గులేకపోతేసరి ఆడదాని కొంగుపట్టుకుతిరిగే నీకు బుద్దెక్కడుంటుందిరా" అంటూ చదివే పురాన గ్రంథం బల్లమీదే పెట్టి లేచి వెళ్ళిపోయాడు. చిన్న పిల్లల పద్ధతులు ఆయనకు నచ్చవు. తన కాలం తన భావాలు అవే. అన్నేళ్ళు వచ్చినా అతనికి నచ్చవు. అందుకే అవి సరిగా అర్థంకాదు.

ఎన్నిసార్లు కొడుక్కి చెప్పాడు. అతను వినలేదు. తన పల్లెటూల్లో ఉన్న ఇల్లు పాడైపోతోంది. దానిమీద డబ్బు పెట్టి బాగుచేయించ కుండా వాడొక పెద్దఇల్లు కట్టుకోడం అతనికి ఏమాత్రం ఇష్టంలేదు.

"నాన్న ఇక్కడ అంత డబ్బు పెడితే ఒక్కపైసా అద్దె రాదు. అక్కడ 7, 8 వందలు అద్దె ఇవ్వాలి. నువ్వే చెప్పు నాన్న. అందుకే ఇల్లు కడుతున్నానని" చెప్పిండు.

ఓరోజు కొడుకు నాన్నా. నీకెందుకొచ్చిన గొడవ. నీసంగతి నువ్వు చూసుకో. అదిగో నీకు పూజాగది వేరుగాఉంది అన్నాడు. అతని కొడుకుకి ఇష్టమే కాని అతన్ని అర్థం చేసుకోడానికి ఏమాత్రం అతను ప్రయత్నించాడు.

ఇంతలో పక్కింటి సుందరం వచ్చాడు. ఏమయ్యా ఎలా గున్నావు అనుకుంటూ, బాగానే ఉన్నానయ్యాబాబూ" అన్నాడు. అతను మనవరాలి భుజంమీద చెయ్యివేసి వచ్చాడు. మనవరాలు "తాతయ్యా ఇంటికి పెందరాళె వచ్చేసెయ్యి. నాన్న కోప్పడతారు" అంటూ కర్ర తాతగారి చేతికిచ్చి "శాలువా కప్పుకో జలుబు చేస్తుందని అమ్మ చెప్పింది" అంటూ తుర్రుమని పరుగెత్తింది.

"ఎవరూ" అన్నాడు.

"ఇంకెనరూ. మామనవరాలు. మా ఆవిడ పేరిది. ఒక్క నిమిషం వదలదు.

లెక్కలు చెప్పాలి. అన్నీ చెప్పాలి. రాత్రి రాగానె నా పక్కనే కూర్చుని చదువుకుంటుంది.

తన్ను చూస్తే బిక్కుబిక్కుమంటూ దూరంగా నిలబడ్డ మనవడు కళ్ళముందు మెదిలాడు.

అయినా కామేశం ఎందుకయ్యా పిల్లాడ్ని అక్కడ పెడతారు. చక్కగా నువ్వెళ్ళి పిల్లాడ్ని తీసుకురావచ్చుకదా! ఆ చంటిపిల్ల తల్లి ఎన్నని చేసుకుంటుంది.

ఇంకానయం. కాళ్ళు పట్టుకోమన్నావుకాదు. చారతీస్తే నెత్తికెక్కుతారయ్య అన్నాడు.

"అలా అనకు కామేశం. ఆపిల్లచూడు. అన్నీనేనే. ఒక్కపూట నేను పడుకుంటే "తాతయ్య. తాతయ్యా" అంటూ పట్టుకు వదలదు. చంటిపిల్లల్లో నిజంగా దేవుడున్నాడయ్యా. అంతేకాదు. చనిపోయిన నా భార్యను మరిపిస్తుందయ్యా ఆ చిన్నపిల్ల. మనం కూడా ఉన్నదాంతో సంతోషం చెందాలి.

ఏమీ సమాధానం ఇవ్వలేదు. కామేశం అంతా తిరిగి తిరిగి ఇంటికి తిరిగి వచ్చారు.

ఆరాత్రి అతనికి పక్షవాతంలా వచ్చి మంచాన్న పడ్డాడు. పిల్లవాడిని పిలిస్తే పలకడు. పని మనిషి వినిపించుకోనే వినిపించుకోదు.

కోడలు ఒకర్తే. ఆయనను విసుక్కోకుండా ఉంది

కొడుకు ఒకరోజు అనాధశరణాలయంలో ఉండాలి నాన్న నీలాంటి వాళ్ళు అన్నాడు.

ఆ రాత్రి సుందరరామయ్య ఇద్దరు మనవలు చేతులుపట్టుకొని వస్తుంటే సంతోషంతో చూశాడు. ఆ పిల్లవాడు.

"తాతయ్య పూర్వపాపం వల్ల ఈయన మంచాన పడ్డాడా" అన్నాడు.

ఈటెల్లా తగిలాయి. ఏంబుతాడోనని ఎదురుచూస్తున్నాడు.

"అదికాదు బాబు"

నాకు తెలుసు తాతా. మా మేష్టారు చేబుతూంటె విన్నాను అన్నాడు. అతనికి ఒక్కసారి కళ్ళు తిరిగాయి. అప్పటికే ఆలస్యమై పోయింది.

ఆ చిన్న పిల్లవాడు నయము. కోడలు అసలే నమ్మదు. కొడుకుకు అసహ్యం పుట్టింది. పనిమనిషి దగ్గర నుంచి అందరూ ఇవే మాటలు. తానింక 'జీవచ్ఛవమే' అనుకున్నాడు. కళ్ళు ఆర్ద్రలయ్యాయి.

అది గ్రహించిన ఆయన నీవు నమ్మిన ఆ భగవంతుడే నీ పరితాపం తీర్చాలి. అంటూ నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

(సాధన మాసపత్రిక)